# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

సోమవారం 6 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 6, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 12


### తీగల వంతెనకు పట్టుబట్టిన అజయ్

‘ఖమ్మంలో సెంట్రల్ లైటింగ్, ఆరు లేన్ల రోడ్లు, ఆహ్లాదకర వాతావరణం ఏర్పడటానికి ఒక్కరోజు మంత్రం వేస్తేనో.. మాయ చేస్తేనో జరగలేదు. మంత్రిగా పువ్వాడ పనిచేస్తేనే జరిగింది. ప్రజలకు సేవ చేయాలనే తపన, అభివృద్ధిపై శ్రద్ధ ఉంటే ఖమ్మంలా సుందరమైన నగరం అవుతుంది. వాడవాడలా పువ్వాడ అంటూ.. పత్రికల్లో వార్త వచ్చినప్పుడు ఆసక్తిగా గమనించేవాడిని. సైకిల్ వేసుకొని ప్రజల్లో ఒకడిగా తిరిగి వారి సమస్యలను తెలుసుకోవడం పువ్వాడ సేవా నిరతికి నిదర్శనం. ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేయడానికి అజయ్ ఎంతో ఉబలాటపడేవారు. రూ.వేల కోట్లతో నగరాన్ని అభివృద్ధి చేసుకున్న అజయ్ రూ.700 కోట్లతో మున్నేరుపై తీగల వంతెన మంజూరు చేసే దాకా పట్టుబట్టారు. ఒక దశలో నాతో కొట్లాడాడు.’

**- ఖమ్మం సభలో సీఎం కేసీఆర్**

**మాయ చేస్తేనో.. మంత్రం వేస్తేనో.. ఖమ్మం అభివృద్ధి సాధ్యంకాలేదు..**

**మంత్రి అజయ్ పట్టుబట్టి పనిచేస్తేనే మనం ప్రగతిని చూస్తున్నాం..**

**తుమ్మలను తెచ్చుకుంటే తుమ్మ ముల్లు గుచ్చుకున్నట్లే..**

**ఓడిపోయి ఇంట్లో కూర్చున్న తుమ్మలకు మంత్రి పదవి ఇచ్చాను..**

**గత ఎన్నికల్లో పార్టీకి ఆయన చేసిన మేలు గుండు సున్నా..**

**పైగా నాకే మంత్రి పదవి ఇప్పించానని గప్పాలు**

**ఖమ్మం ప్రజా ఆశీర్వాద సభలో సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

**40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉండీ చిత్తశుద్ధి లేని నేత తుమ్మల : మంత్రి పువ్వాడ**



# పువ్వాడకు పట్టం కట్టండి

**ప్రజలను పువ్వుల్లో పెట్టి చూసుకునే నేత పువ్వాడ అజయ్ కుమార్**

‘ఖమ్మం జిల్లాలో రాజకీయ చైతన్యానికి కొదువ లేదు. ఇక్కడి ప్రజలు విజ్ఞులు, ఎవరిని.. ఎందుకు.. గెలిపించుకోవాలో వారికి తెలుసు. ప్రజలు ఓటు వేసే సమయంలో అభ్యర్థుల గుణంతోపాటు గణం చూడాలి. అభ్యర్థితోపాటు అభ్యర్థి వెనుక ఉన్న రాజకీయ పార్టీని చూడాలి. ఆ పార్టీకి రాష్ట్ర ప్రజల భవిష్యత్తును మార్చగల శక్తి ఉందో.. లేదో.. బేరీజు వేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తుమ్మలను తెచ్చుకుంటే తుమ్మ ముల్లు గుచ్చుకున్నట్లే. బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడను గెలిపించుకుంటే ప్రజలను పువ్వుల్లో పెట్టి చూసుకుంటారు’ అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఆదివారం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు.

*–ఖమ్మం, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*


**వివరాలు 8లో, చిత్రాలు మధ్యపేజీలో..**





ఖమ్మం ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి పువ్వాడ అజయ్



ఖమ్మం ప్రజా ఆశీర్వాద సభకు భారీగా హాజరైన జనం